కర్నూలు | నంద్యాల
వార్త
30 జూలై, 2024 మంగళవారం పేజీలు 4

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని.. విద్యా ప్రమాణాలను పెంచుతాయి

**- రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల విద్య, జూలై 29, ప్రభాతవార్త:**
క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాక వారిలో విద్యపట్ల కూడ ఏకాగ్రత కలుగుతుందని రాష్ట్ర మైనార్టీ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ప్రథమనందిశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 27, 28తేదిల్లో 5వ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ జంప్ రోప్ ముగింపు పోటీలు జరిగాయి. ఈకార్య క్రమానికి క్రీడాకారులు నలు మూలల నుండి పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా న్యాయశాఖ మంత్రి ఫరూక్, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ క్రీడాభారతీ రాయలసీమ జోనల్ అధ్యక్షులు డా.రామకృష్ణారెడ్డి, విద్యాసంస్థల అధినేత సుధాకర్, క్రీడాభారతీ ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు



చలం బాబు, రాష్ట్ర జంప్ రోప్ చైర్మన్ అధ్యక్ష కార్యదర్శులు రాజా, రమణ, సుబ్బయ్యలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమేష్, పక్కీరయ్య వివిధ జిల్లాల కార్యదర్శులు ట్రైనర్స్ పాల్గొన్నారు. దాతలు డా.విష్ణువర్ధన్‌రెడ్డి, డా.సుబ్బారావు, గోపాల్‌రెడ్డి, నిర్వాహణ కమిటి సభ్యులు వైవి రమణ, పివి సుబ్బారెడ్డి, గోపి, మహేశ్వరీ, బిందు పలువురు సభ్యులు క్రీడల్లో తమ వంతు పాత్రను పోషించారు. మంత్రి మాట్లాడుతూ జిల్లాలో జంప్ రోప్ పోటీలు రాష్ట్రస్థాయి పోటీలు జరగడం ఆనందకరమని పేర్కొన్నారు. జంప్ రోప్ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటున్నారని రాష్ట్రంలో క్రీడల పట్ల ఉన్న అభిమానాన్ని పేర్కొంటుందని తెలిపారు. దివంగత నేత మాజీ ఎంపీ ఎస్పీవైరెడ్డి కుటుంబం చేస్తున్న అన్నదాన కార్యక్రమం ఎంతో మంచిదని పేర్కొన్నారు. ఈపోటీలకు నేను మా ప్రభుత్వం భవిష్యత్తులో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈపోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఓవరాల్ చాంఫియన్‌షిప్ ట్రోఫీలను, మెడిల్స్‌ను అందించారు. ఓవరాల్ చాంఫియన్‌షిప్ పోటీల్లో మొదటి స్థానంలో చిత్తూరు, రెండవ స్థానంలో కడప జిల్లా, మూడవ స్థానంలో కర్నూలు జిల్లాలు ఎంపికయ్యాయి. వీరిని పలువురు అభినందించారు.

# వరదజలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోండి

**- సాగునీటి ప్రాజెక్టులన్నింటిని తక్షణమే నింపండి**
**- తక్షణమే మరమ్మత్తులకు రూ.20 కోట్లు మంజూరుకు ప్రతిపాదనలు**
**- జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బిసి జనార్ధన్‌రెడ్డి**

**నంద్యాల, జూలై 29, ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణ, తుంగభద్ర నదుల నుండి వచ్చే వరద జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్ల భవనాల మౌలిక వసతుల సదుపాయాల పెట్టుబడులశాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డిలు జలవనరుల ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాల్‌లో జిల్లా కలెక్టరు అధ్యక్షతన జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశం జరిగింది. మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బిసి జనార్ధన్‌రెడ్డి, డోన్, పాణ్యం, ఆత్మకూరు, నందికొట్కూరు, శాసన సభ్యులు జయసూర్య ప్రకాష్‌రెడ్డి, గౌరుచరితా, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, గిత్తా జయసూర్య, కడప జిల్లా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు, జమ్ములమడుగు శాసన సభ్యులు ఆదినారాయణరెడ్డి, నంద్యాల జేసి విష్ణుచరణ్, కడప జేసి, అదితి సింగ్, నంద్యాల సాగునీటి సంఘాల నాయకులు, రైతులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రులు మాట్లాడు తూ కృష్ణ, తుంగభద్ర నదుల నుండి భారీ ఎత్తున వరద ప్రవాహాలు కొనసాగుతున్న నేపధ్యంలో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులన్ని నీటితో నింపేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఇంజ నీరింగ్ అధికారులను అదేశించారు. శ్రీశైలం జలాశయ వెనుక జలాలను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు తెలుగుగంగా, ఎస్ఆర్‌బిసి, కెసికాల్వ, హెచ్ఎన్ఎస్ఎస్ చిన్ననీటి వనరులు తదితర ప్రాజెక్టులు నిర్ధేశించిన సామార్థ్యంతో ప్రవహించేందుకు తక్షణ మరమ్మత్తులను అత్యవసరమైన నిధుల కేటాయింపు ప్రతిపాదనలు ఇవ్వాలని జలవనరుల శాఖాధికారులను అదేశించారు. కాల్వల ద్వారా నీటి ప్రవాహాలకు కావాల్సిన అనుమతులను ప్రభుత్వం నుండి వెంటనే ఇప్పించేందుకు తాము కృషిచేస్తామని మంత్రులు తెలిపారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 55 వేల క్యూసెక్కులు డ్రాచేసుకునేందుకు తీసుకోవాలని మంత్రులు అదేశించారు. నదులు అనుసంధానం చేయడం ద్వారా ప్రతి ఎకరాకు నీరు ఇచ్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషిచేస్తుందన్నారు. రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేవిధంగా ముఖ్యమంత్రితో సంప్రదించి చర్యలు తీసుకుంటామన్నారు.

**సమావేశంలోని తీర్మాణాలు:** 2024-25 సంవత్సరానికి ఖరీఫ్ పంటలకు గాను తెలుగు పథకం కింద ఆగష్టు 1 నుంచి వెయ్యి క్యూసెక్కుల నీటిని వరి నాట్ల కొరకు నీటిని విడుదల చేస్తు రోజు రోజుకు పెంచుకుంటూ స్థిరికరించి ఆయకట్టుకు నీటిని విడుదల చేసేందుకు తీర్మాణించారు. ఎస్ఆర్‌బిసి కాల్వ ద్వారా ఆగష్టు 1 నుండి లక్షా 13 వేల ఎకరాలకు నీరు ఇవ్వాలని తీర్మాణించారు. కెసి కాల్వ కింద 1,75,388 ఎకరాలకు నీరు ఇవ్వాలని తీర్మాణించారు. శివభాస్యం ప్రాజెక్టు కింద 8 వేల ఎకరాలకు ప్రాజెక్టులో నీరు చేరిన వెంటనే విడుదల చేసేందుకు తీర్మాణించారు. కృష్ణాయాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని తీర్మానించారు. తుంగభద్ర నదిపై గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించాలని ప్రభుత్వాని కోరుతూ తీర్మానించారు. జిల్లా కలెక్టరు జి రాజకుమారి మాట్లాడుతూ శాసన సభ్యులు రైతులు, సాగునీటి సంఘాల సభ్యులు మంత్రులు తీర్మానించిన అంశాలను ప్రభుత్వానికి పంపించి తక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. పోతిరెడ్డిపాటు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా అన్ని రిజర్వాయర్‌లను నింపేందుకు సంబంధిత అధికారులతో పర్యవేక్షిస్తానన్నారు.
డోన్ ఎమ్మెల్యే...

• వివరాలు 2లో

# అధికారులకు.. వార్నింగ్..!

- జిల్లా అధికారుల పనితీరుపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం
- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరు కాకుంటే సస్పెన్షన్ లేదా షోకాజ్ నోటీసులు
- జిల్లా కలెక్టర్‌ను లైట్ తీసుకున్న అధికారులకు గుణపాఠం





**జిల్లా కలెక్టర్ వార్నింగ్ ఇచ్చారు. చిన్నాచితకా ఉద్యోగులకు కాదు.. ఏకంగా జిల్లా స్థాయి అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు.. ఇలాంటి పనితీరు మార్చుకోకపోతే సరెండర్ చేస్తా... షోకాజ్ నోటీసులు ఇస్తా.. అంటూ ఆగ్రహం వెలిబుచ్చారు. జిల్లా కలెక్టర్‌ను లైట్‌గా తీసుకున్న అధికారులకు ఇది గుణపాఠం. గత కలెక్టర్ నోటికి జడిసి పనిచేసిన అధికారులు ప్రస్తుత కలెక్టర్ మధువైన మాటలను అలుసుగా తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో కలెక్టర్ ఆగ్రహం వెలిబుచ్చక తప్పలేదు. ఇకనైనా అధికారుల పనితీరులో మార్పు వస్తుందా లేదా అనే విషయంపై వేచి చూడక తప్పదు.**

**కర్నూలు, ప్రభాతవార్త :**

రాష్ట్రంలో సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా కలెక్టర్లు మారిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కర్నూలు జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసిన డాక్టర్ గుమ్మళ్ల సృజన బదిలీపై విజయవాడకు వెళ్లారు. బాపట్లలో కలెక్టర్‌గా పనిచేసిన రంజిత్ భాష కర్నూలు జిల్లా కలెక్టర్‌గా వచ్చారు. ఆయన ఉమ్మడి కర్నూలు జిల్లా వాసి కావడంతో చాలామంది ఆయన కలిసేందుకు రావడం, ఆయన కలిసి అభినందించడం జరిగింది. ఈ తంతంగమంతా సుమారు వారం రోజుల పాటు సాగింది. ఇందులో చాలామంది అధికారులకు ఆయన మన జిల్లా వాసి.. మన వాడే అనే ఉదాసీన భావన కలిగింది. ఆ భావన కాస్త లెక్క లేని తనంగా మారిందని చెప్పవచ్చు. ప్రతి సోమవారం కర్నూలు కలెక్టర్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి చాలామంది జిల్లా అధికారులు గైరహాజరవుతున్నారు. ప్రస్తుత కలెక్టర్ వచ్చిన మొదటివారం చాలా మంది హాజరయ్యారు. తర్వాత నుంచి జిల్లా అధికారుల హాజరు తగ్గుతూ వచ్చింది. అది ఫిర్యాదులు పరిష్కారంపై ప్రభావం చూపించింది. ఈ విషయాన్ని కలెక్టర్ రంజిత్ భాష చాలా త్వరగా గుర్తించారు. దీంతో ఆయన సోమవారం ప్రజా ఫిర్యాదుల వేదికలో జిల్లా ఉన్నతాధికారుల గురించి వాకబు చేశారు. ఒక విభాగానికి సంబంధించి ఒక క్లర్క్ లేచినిలబడి తమ విభాగానికి ప్రతినిధిగా వచ్చానని అన్నారు. వారి హెచ్ఓడి ఏమయ్యారు అని అడిగితే రకరకాల కారణాలు చెప్పారు. దీంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ అక్కడి నుంచి వెళ్ళమని చెప్పాడు. అదేవిధంగా మరికొందరిని కూడా ఆయన పంపించాడు. తర్వాత ఒక్కో డిపార్ట్మెంట్ వారీగా హెచ్ఓడిల హాజరు చెక్ చేశారు. ఆయన పేరు పిలుస్తుంటే హెచ్ఓడిలు లేచి నిలబడ్డారు. అందులో సైతం ఆయనను కొందరు మోసగించారు. ఒకటి రెండు భాగాలకు సంబంధించి ఆయన హెచ్ఓడీలు పిలిస్తే కొందరు లేచి నిలబడ్డారు. వారే ఆ విభాగం హెచ్‌వోడీలు అనుకొని కలెక్టర్ ఊరకున్నారు. కానీ వారు హెచ్ఓడీలు కాదు. కింది స్థాయి ఉద్యోగులే. ఇదే విధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హెచ్ఓడీలు గైర్హాజరైతే సరెండర్ చేస్తాను.. షోకాజ్‌నోటీసులిస్తానని కలెక్టర్ వార్నింగ్ ఇచ్చారు.. అదే క్రమంలో కలెక్టర్ ఇక్కడ ఇలాంటి పరిస్థితి ఉంది ఏంటి అని అధికారుల గైర్హాజరును ఉద్దేశించి మాట్లాడటం ఆసక్తికరంగా ఉంది. కర్నూలు జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా అధికారులు గైర్హాజరు కావడం మామూలేనా అనే ధోరణిలో కలెక్టర్ రంజిత్ భాష మాట్లాడారు. కానీ గత...

• వివరాలు 2లో

## శ్రీశైల మల్లన్న సన్నిదికి పోటేత్తిన భక్తజనం

**శ్రీశైలంప్రాజెక్టు, జూలై29, ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో సోమవారంనాడు భక్తుల రద్దితో క్యూలైన్లన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులతో శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది. భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. కాగా మల్లన్న దర్శనబాగ్యం కొరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు అల్పాహరం అందజేయడం జరుగుతుంది. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.

## క్రాస్ రెగ్యులేటర్ నుంచి 23 వేల క్యూసెక్కుల నీరు విడుదల



**పాములపాడు, జూలై 29, ప్రభాతవార్త:** బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి సోమవారం ఉదయం 18 వేల క్యూసెక్కుల నుండి 23 వేల క్యూసెక్కులకు పెంచారు. పోతిరెడ్డిపాడు నుంచి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ ద్వారా బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్దకు 23 వేల క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది. అక్కడి నుంచి గాలేరు నగరి, సుజల స్రవంతి 8 వేల క్యూసెక్కులు, వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజార్వాయర్‌కు వెళ్లె తెలుగు గంగ ఉప కాల్వకు 10 వేల క్యూసెక్కులు, బిసిసి ఎస్కేప్ చానల్ కాల్వకు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలుగు గంగ ఎఈ దేవేంద్ర తెలిపారు. వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను త్వరితగతిన నింపేందుకు తెలుగు గంగ ఉపకాల్వకు నీటి విడుదలను పెంచారు.

## సంగమేశ్వరం పుష్కరఘాట్‌కు చేరిన కృష్ణాజలాలు

**కొత్తపల్లి, జూలై 29, ప్రభాతవార్త:**
సంగమేశ్వరం ఎగువ ఉమామహేశ్వరాలయం పుష్కరఘాట్‌కు సోమవారం కృష్ణాజలాలు చేరాయి. ఎగువ నుంచి శ్రీశైలం జలాశయానికి వరద పొట్టెత్తడంతో శ్రీశైల జలాశయ నీటిమట్టం సోమవారం సాయంత్రానికి శ్రీశైలం జలాశయ నీటిమట్టం 870.20 అడుగులకు చేరుకోవడంతో ఎగువ ఉమామహేశ్వర ఆలయం పుష్కరఘాట్‌పై వరకు కృష్ణాజలాలు చేరాయి. ఆలయం పక్కనే కృష్ణమ్మ నిండుకుండలా పరవళ్లు తొక్కుతుండడంతో కృష్ణాజలాలు తిలకించేందుకు సందర్శకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.



# సాగర్‌కు పరుగులిడుతున్న.. గంగమ్మ..!

**: శ్రీశైలం రిజర్వాయర్ 3 రెడియల్‌క్రస్ట్‌గేట్లు తేరచివేత..**

**శ్రీశైలంప్రాజెక్టు, జులై29, ప్రభాతవార్త**
శ్రీశైలం జలశయం అంటేనే గుర్తుకు వచ్చేది భహుళార్ధసాదక ప్రాజెక్టుగా పేరొందిది. ఈప్రాజెక్టు ప్రజల దాహార్తిని తీర్చేందుకు, పంటపోలాలకు సాగునీటికి, జలవిధ్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఈ ప్రాజెక్టు నిర్మించబడింది. ఈక్రమంలోనే జలశయంకు ఎగువన ఉన్నా ప్రాజెక్టుల ద్వారా అత్యధిక క్యూసేక్కుల వరద నీరు వచ్చిచేరుతుండడంతో జలశయం ఇంజనీర్లు శ్రీశైలం రెడియల్ క్రస్ట్‌గేట్లను తేరచి దిగువ నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేసే ప్రక్రియ కోనసాగించారు.

**శ్రీశైలం రెడియల్‌క్రస్ట్‌గేట్ల తేరిచివేత సాగిందిలా..**
కృష్ణమ్మ పరుగుపరుగున శ్రీశైలం రిజర్వయర్‌కు తరలివచ్చింది. అత్యదిక కూ్యసేక్కుల నీటితో జలశయం తోనికిసులాడుతుంది. ఈ గంగమ్మ తోనుకులతో జలశయం నిండుకుండలా మారి జలకళను సంతరించుకుంది. వచ్చిచేరుతున్న వరద నీటిని జలశయం ఇంజనీర్లు అంచనవేస్తు డ్యాం గరిష్ట స్థాయి మట్టంకు చేరువలో ఉండగానే జలశయం ఉన్నాతాధికారులు క్రస్ట్‌గేట్లను తేరచి దిగువ నాగార్జునసాగర్‌కు నీటిని విడుదల చేసే ప్రక్రియ చేప్పట్టారు. క్రస్ట్‌గేట్లను తేరచే ముందు డ్యాంలో ముందస్తుగా దిగువ ప్రాంతాంలో ఉన్న మత్యకారులను అప్రమత్తం చేసేందుకు సైరన్‌లో మొగించారు జలశయం ఇంజనీర్లు. తదుపరి జలశయం ఇంజనీర్లు డ్యాం వద్దకు చేరుకోని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జలశయం పైకి ఎక్కి గంగమ్మ తల్లికి వేదమంత్రాలతో శాస్రోక్తంగా పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టి హారతులు ఇచ్చారు. తదనంతరం కృష్ణమ్మకు పూలు, సారె, రవిక, కుంకుమ, పసుపు, గాజులు, తదితర వంటివి వాయనం అందించారు. తదుపరి జలశయం ఛీఫ్ఇంజనీరు ఖాధర్‌బాషా, ఎస్.ఈ శ్రీరామచంద్రమూర్తి, ఈఈ మొహన్‌దాస్ తదితరులు డ్యాం రెడియల్ క్రస్ట్‌గేట్లను 6,7,8, నెంబర్ కలిగిన క్రస్ట్‌గేట్లను బటన్ నోక్కి ప్రారంభించారు. ఈ నేపధ్యాంలోనే ఒక్కోక్కగేటు 10 అడుగుల ఎత్తు మేరకు మూడింటిని తేరచి 76,056 క్యూస్యేక్కుల నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేసారు. ఈ నేపధ్యాంలోనే శ్రీశైలం డ్యాం నుండి ఎగిసిపడుతున్న





కృష్ణమ్మ బిరబిరా తిరుగుతూ నాగార్జునసాగర్‌కు తరలిపోతుంది. కాగా జాలువారుతున్న శ్రీశైలం జలశయం అందాలను చూసేందుకు యాత్రికులు రద్దిని తలపిస్తుంది. ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల ద్వారా 3,08,464 క్యూసేక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 18,267 క్యూసేక్కుల నీరు, సుంకేసుల నుండి 1,40,478 క్యూసేక్కుల నీరు మొత్తం 4,67,210 క్యూసేక్కుల నీటి ప్రవాహం వచ్చిచేరుతుంది. కాగా శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా నమొదు అయింది. ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ సోమవారం సాయంత్రం 4 గంటల సమయానికి నీటిమట్టం 878.90 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 182.6050 టియంసిలుగా నమొదు అయింది. అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్టం ఎడమగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో టి.జి.జేన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తూ అనంతరం దిగువకు 35,315 క్యూస్యేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 27,823 క్యూసేక్యూల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. వరద నీటి ప్రవాహ వేగం పెరిగితే జలశయం ఇంజనీర్లు గేట్ల సంఖ్యా పెంచే అవకాశం ఉంది.

## ప్రజా సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వండి

**- పిజిఆర్ఎస్‌కు 171 ఫిర్యాదులు : జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, జూలై 29, ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి స్వీకరించిన ప్రతి ఫిర్యాదును తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు విష్ణుచరణ్, డిఆర్వో ఏ పద్మజ, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మండలస్థాయిలో, క్షేత్రస్థాయిలో సిబ్బంది తహశీల్దార్ ఎంపిడిఓల కార్యాలయాల్లో డివిజన్‌స్థాయిలో ఆర్డీఓ కార్యాలయాల్లో ఖచ్చితంగా హాజరయి ప్రజాసమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలన్నారు. ఆర్జీదారులకు ఇప్పటికి తప్పుడు ఎండార్స్‌మెంట్‌లు ఇస్తున్నారని ఉన్న సమస్యను ప్రాపర్‌గా ఎందుకు రిప్లై ఇవ్వలేకపోతున్నారన్నారు. ఇష్టానుసారంగా అర్జీదారులకు ఎండార్స్మెంట్లు ఇస్తే భవిష్యత్తులో తీవ్ర కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి మండలానికి, నియోజకవర్గానికి స్పెషల్ అధికారులను నియమించి అభివృద్ధి పర్యవేక్షిస్తామన్నారు. ప్రజల కోసం పెట్టిన గ్రీవెన్స్ రోజు సిబ్బందికి ఎలాంటి సెలవులు మంజూరు చేయబడవని ఆమె స్పష్టం చేశారు. నంద్యాల మండలం పోలూరు గ్రామానికి చెందిన పుల్లయ్య విజయ గ్రామ సంఘంలో విఓఏగా విధులు నిర్వహిస్తున్నానని డిఆర్‌డిఏ, సెర్ప్ ఏపిఎం నిబంధనలకు వ్యతిరేకంగా అన్‌లైన్‌లో విఓఏల పేర్లు మార్చి విధుల నుండి తొలగించారని ఏపిఎం మీద చర్యలు తీసుకొని నా ఉద్యోగం ఉండేలా చేయమని కోరుతూ జిల్లా కలెక్టరుకు ధరఖాస్తు సమర్పించుకున్నారు. ఆత్మకూరు మండలం కరివేన గ్రామానికి చెందిన కృష్ణమ్మ గ్రామంలోని ప్రాధమిక పాఠశాలలో మాధవి పొదుపు గ్రూప్ ద్వారా 9 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకం కింద మెను ప్రకారం విద్యార్థులకు ఆహారపదార్థాలు అందిస్తున్నానని నన్ను విధుల నుంచి తొలగించాలనుకుంటున్నారని విధుల్లో కొనసాగించేలా అదేశాలు జారీచేయాలని కోరుతూ జిల్లా కలెక్టరుకు ధరఖాసుత ఇచ్చారు. ఈకార్యక్రమంలో 171 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరుకు అర్జీలు సమర్పించారు. ఈసమస్యలను వితిన్ ఎస్ఎల్ఏలోగా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తు కలెక్టరు అదేశాలు జారీచేశారు.



## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.3.69 కోట్లు

**మంత్రాలయం, జూలై 29, ప్రభాతవార్త:**
దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో జూలై నెలకు గాను రూ.3,69,35,189 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు సోమవారం విలేకరులకు తెలిపారు. 32 రోజులకు గాను ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఇందులో బంగారం 75 గ్రాములు, వెండి 1900 గ్రాములు భక్తులు సమర్పించినట్లు వెల్లడించారు. ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.

## రోడ్డు భవనాల శాఖ మంత్రిని కలిసిన జేసి



**నంద్యాల, జూలై 29, ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్ర భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డిని జేసి విష్ణు చరణ్ మర్యాద పూర్వకముగా కలిసి పుష్పగుచ్చం అందించారు. సోమవారము రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దరెడ్డి నంద్యాల అర్‌అండ్‌బి అథితి గృహము నందు విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో జేసి మంత్రిని కలిసి శుబాకాంక్షలు తెలిపారు.

## ప్రజా సమస్యలను పరిస్కరించడమే టిడిపి లక్ష్యం

**నంద్యాల, జూలై 29, ప్రభాతవార్తప్రతినిధి**
రాష్ట్రంలో అప్పుడు ఇప్పుడే ఎప్పటికైనా ప్రజా సమస్యలను పరిస్కారించడమే తెలుగు దేశం పార్టి లక్ష్యంని రాష్ట్ర న్యాయశాఖ, ముసీ ్లమైనార్టిసంక్షేమ శాఖమంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. సోమవారము నంద్యాలలోని తన పార్టి కార్యాలయంలో (రాజ్ ట్యాకీస్)లో మన ఊరు మన బాద్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనితో ప్రజలు ఉపెనెలా వచ్చి మంత్రికి తమ బాదలలను చెప్పుకుని అర్జిలు అందించారు. దీనితో మంత్రి కొన్ని సమస్యలను పోన్‌లో పరిస్కారించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూప్రజల సమస్యలను పరిస్కారించడమే టిడిపి లక్ష్యమని ఎపిలో రాష్ట్ర ముక్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి అదేశాల మేరకు నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలను పరిస్కరించడమే మా పార్టి ప్రదమ కర్తవ్యమన్నారు. అందులోబాగంగనే నంద్యాల నియోజక వరగ్గంలో సమస్యలను పరిస్కారించాలని అదికారులకు తగిని సైచనలు చేశారని అలాగే కార్యాయాలనికి వినతులతో విచ్చేసిన ప్రజలకు సానుకూలంగా స్పందిస్తూ వారి సమస్యలను వింటూ వెంటనే అదికారులకు తెలియజేస్తూ సమస్యలను పరిస్కరించాలని తెలియ చేశారు





# పంటలు అన్నీ ఆశాజనకంగా ఉన్నాయి

## పంటలకు చీడపీడలు అశించలేదు : వ్యవసాయశాస్త్రవేత్తలు వెల్లడి



**పగిద్యాల, జూలై 29,ప్రభాతార్త** మండల కేంద్రమైన పగిద్యాల గ్రామానికి ఆర్ఏఆర్ఎస్ నంద్యాల నుండి వచ్చి వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ నీలిమ, డాక్టర్ పి.పుల్లిబాయ్, డాక్టర్ బివి.రవిప్రకాష్‌రెడ్డి, డాక్టర్ శివరామకృష్ణలు సోమవారం గ్రామంలో సాగుచేసిన ఎన్ఎంహెచ్7777 మొక్కజొన్న విబిఎన్ 8 మినుము ఎఎస్‌హెచ్ఏ కంది మొదలకు పంటలను పరిశీలించారు. అన్నీ పంటలు ఆశాజనకంగా ఉన్నాయనీ ఎటువంటి చీడపీడలు పంటలను ఆశించలేదనీ శాస్త్రవేత్తలు తెలిపారు.ఈ సందర్భగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న ప్రస్తుతం కత్తెర పురుగు అశించేదశలో ఉన్నాయి కాబట్టి రైతులందరూ కత్తెర పురుగు నివారణలో భాగంగా గొంగలి పురుగుముఖంపై తిరగబడినవి ఆకారంలో తెల్లని చారను కలిగివుంటుందనీగొంగళి పురు ఉదర భాగంలో ఆఖరి ఖండితంపై నాలుగు చుక్కలు చతురస్రాకారంలో ఉంటాయన్నారు. దీన్ని మొదటి దశలో ఆకులపై ఉన్న పత్రహరితాన్ని గోకితింటూ ఆకులపై రంధ్రాలను చేసుకుంటూ పురుగు పెరిగే కొద్దీ ఆకుల చివరల నుండి తింటూ ఆకులను కత్తరించినట్లుగా కనిపిస్తూ ఆకులను పూర్తిగా తినివేయటం గమనించవచ్చన్నారు దీనిని నివారించుకోవడానికి రైతులందరూ లోతు దుక్కులు దున్నుకోవాలనీ దీనివలన పురుగు కోషస్థ దశలు నాశనం అవుతాయన్నారు. పంట చుట్టూ నాలుగు వరసలు నేపియర్ గడ్డిని ఎరపంటగా వేసుకోవాలనీ అదేవిధంగా ఎకరానికి నాలుగు నుండి ఐదు లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కత్తెర పురుగు గుడ్లనుగమనించిన ఎడల వెంటనే ఎకరానికి ఒకలీటరు వేప నూనెను లేదా 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలన్నారు. తొలిదశ గొంగళి పురుగులను నివారించడానికి ఎకరానికి 400 ఎంఎల్ క్వినాల్‌ఫాస్ మందులను పిచిరాకి చేయాలన్నారు. గొంగళి పురుగులు ఉధృతిఎక్కువగా వుంటే ఎమామెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్ సి 600 మిలీ. ఎకరానికి సుడులు లేదా మొప్పులలోపలి ఆకులు పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలన్నారు. ఈ పురుగు ఉధృతిని పురుగుల వలన కలిగే ఆపారమైన నష్టాన్ని నివారించుకోవాలనీ సూచించారు. ఆదేవిధం గామినుము పొలంలో గడ్డిని తొలగించేకోవాలనీ రైతలకు శాస్త్రవేత్తలు డాక్టర్ నీలిమ, డాక్టర్ పి.పుల్లిబాయ్, డాక్టర్ బివి.రవిప్రకాష్‌రెడ్డి, డాక్టర్ శివరామకృష్ణలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జ్యోతి కుమార్, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు అబ్దుల్ ,వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

# అధికారులకు.. వార్నింగ్..!

(మొదటి పేజీ తరువాయి ) :

కలెక్టర్ పాలనలో ఇలాంటి పరిస్థితులు లేవని చెప్పవచ్చు. గత కలెక్టర్ డాక్టర్ గుమ్మల్ల సృజనకు ఆగ్రహం వచ్చిందంటే ఎంతటి వారినైనా అక్కడికక్కడే కడిగేయడం ఆమె నైజం. తప్పు చేశారని తెలిస్తే అప్పటికప్పుడే యాక్షన్ తీసుకోవడం కూడా ఆమె పనితీరులో ఒక ఒకటి. ఉదాహరణకు ఇదే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఒక ఉద్యోగి కుర్చీలో కూర్చుని కునుకు తీయడంతో ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉద్యోగిపై ఆగ్రహంగా మాట్లాడింది. అంతే కాక సస్పెండ్ చేయాలంటూ అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరగడంపై ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం అయిపోయాక అధికారులకు క్లాస్ తీసుకునేదని చెప్పవచ్చు. అందులో కొన్ని కొన్ని పర్యాయాలు కఠినమైన పదజాలంతో మాట్లాడిందని చెప్పడం అతిశయోక్తి కాదు. ఆమె నోటికి జడిసి ఉన్నతాధికారులు కిమ్మనకుండా పనిచేసేవారు. కానీ ప్రస్తుత కలెక్టర్ రంజిత్‌భాష చాలా సాధారణంగా చాలా మృదువుగా మాట్లాడుతూ పనిచేయించుకోవాలని చూస్తున్నాడు. అధికారులకు ఆ విషయం ఇంకా బోధపడలేదు. ఏది ఏమైనా కలెక్టర్ల పనితీరులో వ్యత్యాసాన్ని గుర్తించి జిల్లా అధికారులు పనిచేయలే కాని.. అధికారుల శాంత స్వభావాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం తగదు.

# వరదజలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోండి

**(మొదటి పేజీ తరువాయి ) :** జయసూర్యప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తరహాలోనే వరద జలాలను వృధాచేయకుండా డ్రా చేసి ప్రాజెక్టులను నింపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆత్మకూరు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సిద్దాపురం, శివబాష్యం బానకచర్ల నుండి కాల్వల ద్వారా వెళ్లె ప్రవాహాల తూములు స్లూయిస్‌ల మరమ్మత్తులకు వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితా మాట్లాడుతూ కెసి కెనాల్ చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు వెలగమాన్ డ్యాం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రులను కోరారు. నందికోట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య మాట్లాడుతూ కెసి కెనాల్ 0 నుంచి 130 కిలోమీటర్ల వరకు మరమ్మత్తులు చేపట్టి స్థిరికరించిన ఆయకట్టుకు నీరు అందించాలని మంత్రులను కోరారు. ఈకార్యక్రమంలో కర్నూలు, నంద్యాల జిల్లాల ఇరిగేషన్ ఎస్ఈలు రెడ్డి శేఖర్‌రెడ్డి, వెంకటరమణ, ఆర్డీఓలు మల్లిఖార్జునరెడ్డి,మహేశ్వర్‌రెడ్డి, ఎం దాసు, అన్నిసాగునీటి ప్రాజెక్టుల ఈఈలు, డిఈ వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని రక్షించుకోకపోతే భవిష్యత్తు ప్రమాదకరం

**-వాతావరణ కాలుష్యాన్ని అరికడదాం**

**నంద్యాల విద్య, జూలై 29, ప్రభాతవార్తః** పంచభూతాలైన నేల, నీరు, నిప్పు, గాలి, ఆకాశం వంటి వాటిని మనం కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉందని ప్రకృతిని మనం పరిరక్షించుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర ప్రమాదాలు చవిచూడాల్సి వస్తాదని రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు రత్నారెడ్డి, శ్రావణి, బాలరాజుతో పాటు పలువురు పాల్గొన్నారు. చైర్మన్ మాట్లాడుతూ మనకు ఎంతో స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిస్తున్న ప్రకృతిని మానవులు వారి అవసరాల కోసం కాలుష్యవాతావరణంగా మారుస్తున్నారని ఇది ఇలాగే కొనసాగుతుంటే మానవ మనుగడ కష్టమవుతుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి వారి కర్తవ్యంగా భావించి వారి చుట్టు ఉన్న పరిసరాలను వాతావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా కూడ ప్రతి ఒక్కరం వన్యప్రాణులను రక్షించుకునే బాధ్యత మనపై ఉందన్నారు. ప్రకృతిని రక్షించుకోకపోతే భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందజేయనున్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని వారు సూచించారు. చెట్లను నరకకూడదని సకాలంలో వర్షాలు కురియకపోవడం ప్రకృతి విలయతాండవం చేస్తుందని పేర్కొన్నారు. పంచభూతాలైన నేల, నీరు, గాలి కొనేపరిస్థితులకు మనం రాకూడదని ఇప్పటికే వాటిలో నీరు, నేల కొనగలుగుతున్నామని మనం మేల్కొని ప్రకృతిని రక్షించడానికి మనవంతు కృషి మనం చేయాలని విద్యార్థులకు సూచించారు. దీనిపై వ్యాసరచన పోటీలు పెట్టి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

# ఒరిజినల్ మార్కులిస్టు అప్లోడ్ చేయాలి

**- యూనివర్సిటి అధికారులు ఒరిజినల్ ఇచ్చేవిధంగా విద్యాశాఖమంత్రి జోక్యం చేసుకోవాలి**

**నంద్యాల విద్య, జూలై 29, ప్రభాతవార్తః** రాష్ట్ర వ్యాప్తంగా ఐసెట్ కౌన్సిలింగ్ కోసం అన్‌లైన్‌లో డాక్యుమెంట్ వెరిఫికేషన్‌కు సర్టిఫికెట్లు అప్లోడ్ చేసేందుకు అధికారులు ఒరిజినల్ మార్కులిస్టు మాత్రమే అప్లోడ్ చేయాలని అదేశాలు ఇచ్చారని అయితే ఎస్వీ యూనివర్శిటి అధికారులు మాత్రం ఒరిజినల్ మార్కులిస్టులు ఇవ్వకపోవడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని ఇక సమయం రెండురోజులు మాత్రమే ఉందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జోక్యం చేసుకొని డిగ్రీ ఒరిజినల్ సర్టిఫికెట్ ఇచ్చేలా యూనివర్శిటి అధికారులకు అదేశాలు జారీచేయాలని రాష్ట్ర పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శి నరహరి ఈశ్వరయ్యలు పేర్కొన్నారు. గౌరవ అధ్యక్షులు మల్లిరెడ్డితో పాటు ఎస్వీ యూనివర్శిటి పరిధిలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు మెయిల్ ద్వారా సోమవారం ఫిర్యాదు చేశారు. ఎస్వీ యూనివర్శిటి అధికారులు డిగ్రీ పాస్ అయిన అభ్యర్థులకు ఒరిజినల్ డిగ్రీసర్టిఫికెట్లు ఇవ్వలేదని అన్‌లైన్‌లో డౌన్‌లోడు చేసుకోవాలని చెబుతున్నారని వాపోయారు అయితే ఐసెట్ కౌన్సిలింగ్ అధికారులు మాత్రం ఒరిజినల్ సర్టిఫికెట్ డాక్యుమెంట్ వెరిఫికేషన్ కోసం అప్లోడ్ చేయాలని అదేశించారన్నారు. ఎస్వీ యూనివర్శిటి పరిధిలోని వివిధ డిగ్రీ పూర్తిచేసిన విదాయర్థులకు ఒరిజినల్ మార్కులిస్టులు ఇచ్చేందుకు మరో నెలరోజులు పట్టె అవకాశం ఉందని తెలుపుతున్నారని ఐసెట్ కౌన్సిలింగ్‌లో మాకు ఇబ్బందికరంగా ఉదని విద్యార్థులు వాపోతున్నారు. ఐసెట్ కౌన్సిలింగ్ నిర్వాహకులకు అన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకున్న మార్కులిస్టులను అమోదించేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ప్రతిఒక్కరు సేవా ధృక్పదాన్ని అలవర్చుకోవాలి

**పాములపాడు, జూలై 29, ప్రభాతవార్తః** ప్రతిఒక్కరు సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలని వేంపెంట గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ అన్నారు. సోమవారం మండలంలోని వేంపెంట గ్రామ పంచాయితీ పరిధిలోని గుండాల్‌నట్టు, సుంకులమ్మ కొట్టాల, చెంచుకాలనీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో శిక్షాసప్తాహ్ కార్య క్రమంలో భాగంగా విద్యార్థులకు సామాజిక దినోత్సవంలో భాగంగా పాయసం, అరటిపండ్లు అందించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాణిక్యమ్మ మాట్లాడుతూ గ్రామ పంచాయితీలో మౌలిక వసతులకు ప్రధమ ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతిఒక్కరు మానవతా విలువలు తెలుసుకొని సమాజసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. 14 ఏళ్ళలోపు పిల్లలందరిని బాలకార్మికులను చేయకుండా పాఠశాలలో చేర్పించి వారి విద్యాభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం కృష్ణమూర్తి, నాయకులు దానమయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# వాహనచోదకులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

**వెలుగోడు, జూలై 29, ప్రభాతవార్తః** ప్రతివాహన చోదకుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని వెలుగోడు ఎస్ఐ భూపాలుడు అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని వేంపెంట రోడ్డు నందు వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ వాహన చోదకులు రహదారి నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు అప్పగిస్తే జరిమాన విధిస్తామని తెలిపారు. అనంతరం వాహనాలకు సంబంధించి ఆర్సీ, వాహన పత్రాలు పరిశీలించారు. ఎస్ఐ వెంట సిబ్బంది వెంకటస్వామి, కుషినాయక్‌లు ఉన్నారు.

# బాలికలకు శుబ్ధీన్ భోజనము ఏర్పాటు చేసిన మాజీ మార్కెట్ యాడు చైర్మన్



**కోవెలకుంట్ల, జూలై 29,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు స్థానిక బాలికల పాఠశాల్లో మాజీ మార్కెట్ యాడు చైర్మన్ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం నాగేశ్వరరెడ్డి శుబ్ధీన్ బోజనము(సహపంక్తి) బోజన కార్యక్రమానికి సహాయం అందించారు. రాష్ట్ర పార్టి అదేశాల మేరకు కోవెలకుంట్ల పట్టణంలోని బాలికల పాఠశాల్లో ఉన్న విద్యార్థినీలకు మద్యహ్నా సహపంక్తి బోజనమును గడ్డంనాగేశ్వరరెడ్డి ఏర్పాటు చేసి బాలికలతో పాటు బోజనము చేసి వారికి వడ్డించడము కూడా జరిగింది.

# రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వంతోనే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి సాధ్యం



**ఆత్మకూరు జూలై 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలో విద్యావ్యవస్థలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందని బిజెపి మహిళా నాయకురాలు మోమిన్ షబానా పేర్కొన్నారు సోమవారం పట్టణంలోని రహమాత్ నగర్ ప్రభుత్వ పాఠశాల లో "శిక్షా సప్తాహ్" విద్యా వారోత్సవాలు చివరి రోజు కావడంతో శుభదినం "తిథి భోజనం" బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు శ్రీశైలం నియోజక వర్గ కన్వీనర్ మోమిన్ షబానా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ముందుగా పాఠశాలలో విద్యార్థులకు భోజనాలు, స్వీట్స్, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలోఆమె మాట్లాడుతూ విద్య వ్యవస్థ సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలిచే విధంగా ఎన్డీఏ కూటమి అభివృద్ధి చేస్తుందని తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు చదువుకుంటున్న విద్యార్థులు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి విద్య వ్యవస్థ పటిష్ఠం కోసం చేయూత నివ్వాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివేవిద్యార్థులకు చేయూత నిచ్చే ప్రతి కార్యక్రమంలో ముందు ఉంటానని తెలియజేశారు కార్యక్రమంలో మండల విద్యాధికారులు బాలాజీ నాయక్, సురేష్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ చాంద్ బాష, ఉపాధ్యాయులు ముబీనా పర్వీన్, యాస్మీన్, అంతుమ్ వాహబ్ టీడీపీ నాయకులు అల్లి హుస్సేన్ పెట్రోల్ బంక్ భాష, హబిబుల్లా, ఖాజా విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తుగ్గలి ఇంచార్జ్ ఎంపిపి ఎర్రనాగప్పకి ఘనసన్మానం

**తుగ్గలి, జూలై 29,ప్రభాతవార్త :** తుగ్గలి మండలం ఇంచార్జ్ ఎంపిపిగా భాద్యతలు చేపట్టిన అద్దంకి ఎర్రనాగప్పకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో వైసిపి పార్టీ మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,జడ్‌పిటిసి పులికొండ నాయక్,వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి,వైసిపి నాయకులు జగన్నాథ్‌రెడ్డి,ఉమామహేశ్వర్‌రెడ్డి,శభాష్‌పురం హనుమంతు,రాంకొండ సుధాకర్‌రెడ్డి,నాగభూషణం రెడ్డి,అమర్‌నాథ్ రెడ్డి,అట్లా గోపాల్‌రెడ్డి,సోమశేఖర్‌రెడ్డిలతో పాటు పలువురు ఎంపిటిసిలు పెండేకల్లు తుగ్గలి రాజు,బొందిమడుగుల సుంకన్నలు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే ఎంపిడిఓ విజయలక్ష్మి సిబ్బందితో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపిపి ఎర్రనాగప్ప మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దీంతో మండల అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం రాంపురం గంగాధర్, గోవిందరాజులు,ఓబులేష్,రామాంజనేయులు,జొన్నగిరి గుంత రఘు,పక్కీరప్ప,తీరప్ప, దివాకర్, సుధాకర్,సుంకప్ప,మురళీ,బొందిమడుగుల ఈశ్వర్‌రెడ్డి,లాలు,పగటిరాయి హనుమన్న, నారాయణ నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడిపై విద్యార్థి తండ్రి గొడ్డలి కర్రతో దాడి?

**- జిల్లా ఎస్పీకి, ఎమ్మెల్యేకు స్టేషన్‌లో ఫిర్యాదు -చట్టరిత్యా చర్యలు తీసుకుంటాం ఎమ్మెల్యే**

నంద్యాల విద్య, జూలై 29, ప్రభాతవార్తః ఉపాధ్యాయుని చేతిలో బెత్తం, పోలీస్ చేతిలో లాఠీ లేకపోవడంతో సమాజం విద్యార్థి లోకం గతితప్పుతుందన్న మేధావులు విమర్శిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా ఇటీవల కాలంలో విద్యార్థులు వింతపోకడలకు పోవడం జరుగుతుంది. పాఠశాలల్లో విద్యార్థులు చేసిన తప్పులకు టీచర్లను, ప్రధానోపాధ్యాయులను బాధ్యులను చేసిన సంఘటనలు గతంలో ఉన్నాయి. అందుకు విరుద్దంగా నంద్యాల జిల్లాలోకు కూతవేటు దూరంలో ఉన్న బలపనూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న నారాయణపై ఓ విద్యార్థి తండ్రి దాడిచేసిన సంఘటన జరిగింది. నిన్నటి ఆదివారం సెలవురోజున విద్యార్థులు పాఠశాలలకు వచ్చి కాంపౌండ్‌వాల్ గోడను పడగొట్టడం జరిగింది. ఈవిషయంపై ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులను పిలిచి ఇలా తప్పుచేయడం మంచిదికాదని చెప్పడం జరిగింది. ఆ విద్యార్థుల్లో ఒకరు ఇంటివద్దకు వెళ్లి తల్లిదండ్రులకు చెప్పారు. ఆ విద్యార్థి తండ్రి సోమవారం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయుడిపై గొడ్డలి కర్రతో దాడిచేయడం జరిగింది. సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోకపోగా హెచ్ఎంపై దాడిచేయడంపై ఉపాధ్యాయ సంఘాలైన పిఆర్టీయు, ఎస్టీయు, ఏపీటిఎఫ్ నాయకులు ఖండిస్తున్నారు. పిఆర్టీయు నాయకులు పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డికి, జిల్లా ఎస్పీకి స్థానిక పాణ్యం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే గౌరుచరితా స్పందించి పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. జరిగిన విషయాన్ని తెలుసుకొని బాధితునిపై చర్య తీసుకుంటామని సంఘ నాయకులకు తెలిపారు. జిల్లా అధికారులు, కలెక్టరు, ఎస్పీలు తగిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా చూడాలని వారు కోరుతున్నారు. ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన వారిలో పిఆర్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి రాం పక్కీర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డిలు ఉన్నారు. కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

దాడిని ఖండిస్తున్నాంః బలపనూరు ఉన్నత పాఠశాల హెచ్ఎం నారాయణను విద్యార్థి తండ్రి గొడ్డలి కర్రతో దాడికి పాల్పడడం అమానుష చర్య అని ఇలాంటి సంఘటనలు జరిగితే ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతింటాయని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే తీవ్రంగా ఉద్యమిస్తామని ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మౌలాలి, అజాం బేగ్‌లు, ఏపీటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం రామచంద్రారెడ్డి, కె వి శివయ్యలు పేర్కొన్నారు.

# చేతివాటం చూపుతున్న వ్యవసాయాధికారులు

**ఆదోని రూరల్,జూలై 29,ప్రభాతవార్త**

పెట్టుబడి రాయితీలో వ్యవసాయాధికారులు చేతివాటం చూపుతూ అవినీతికి పాల్పడుతున్నారని పెద్దహరివాణం ప్రజానీకం ఆరోపిస్తున్నారు. సోమవారం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24 ఖరీఫ్ సీజన్‌లో భాగంగా ప్రభుత్వం ఆదోని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించారన్నారు. 18496హెక్టార్ల భూమికి గాను 21933మంది రైతులకు పెట్టుబడి రాయితీ రూ.30.77కోట్లు మంజూరు చేశారన్నారు. కానీ ఆదోని మండలంలో 30సచివాలయాలకు గాను 37మంది వ్యవసాయ సహాయకులు ఉన్నారు. ప్రతి రైతుకు ఐదెకరాల భూమికి రూ.34000 జమవుతాయని కానీ వ్యవసాయ సహాయకులు చేతివాటం ప్రదర్శించి తమ సొంత అకౌంట్‌లకు సొమ్మును బదలాయింపు చేయడం జరిగిందన్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులు,బంధుమిత్రులకు జమ చేసుకోవడం జరిగిందని ఇలా ఆదోని మండలం ఒక్కటే కాకుండ కరువు మండలాలుగా ప్రకటించిన ప్రతి మండలంలో ఈ విధమైన అవినీతి జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే పరిహారం రైతులకు అందకుండ పక్కదారి పడుతుంటే ఒక్కరూ పట్టించుకోని పాపాన పోలేదన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులకు గురై అప్పులు చేసి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. దీంతో పెద్దహరివాణం ప్రజలంతా పోరాటం చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ స్థాయిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని వారన్నారు. ఈ అవినీతిపై దర్యాప్తు కమిటీ వేసి సమగ్ర విచారణ జరిపి భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# జూపాడుబంగ్లా ఎత్తిపోతల పథకం రైతులు కలెక్టర్‌కు వినతి

**జూపాడుబంగ్లా, జూలై 29 ప్రభాతవార్త :** నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్య సూచనల మేరకు ఎత్తిపోత్తల పదజకం చెర్మెన్ గిరీశ్వరెడ్డి ఆధ్వర్యంలో రైతులు సోమవారం కలెక్టర్ విజయ కుమారికి వినతి ప్రతం అందజేశారు. జూపాడుబంగ్లా ఫేజ్ -1,2 లిఫ్టుల కింద ఉన్న తరిగోపుల, తంగడంచ, లింగాపురం, పారుమంచాల, తాటిపాడు గ్రామాలకు చెందిన రైతులు వర్షాభావ పరిస్థితుల వల్ల సాగు చేసుకున్న పంటలు ఎండిపోతున్నాయని, ఎత్తిపోతల పదజకానికి సంభదించిన విద్యుత్ మోటర్లు మర్మతులు చేయించి పంటలకు సాగు నీరు అందించి ఆదుకోవాలని రైతులు కలెక్టరును కోరారు. అదే విధంగా నాగటూరు ఎత్తిపోతల ఫేజ్ 2 కింద బిజినవేముల,నందికొట్కూరు,మండ్లెం,తర్తూరు గ్రామాలకు చెందిన రైతులు విద్యుత్ మోటర్లు మర్మత్తులు చేయించాలని కలెక్టరుకు విన్నవించుకున్నారు. రైతుల విజ్ఞప్తి కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించి వెంటనే రైతుల సమస్యను వెంటనే సరిష్కరించాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి,పిక్కిలి శ్రీనివాసులు, కుర్వ మల్లయ్య, చాకలి శ్రీనివాసులు, జంగాల పెద్దన్న, రవికుమార్ యాదవ్, రమణారెడ్డి,క ృష్ణా యాదవ్,ధనుంజయ, ఉశేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో ఏదైనా సాధించవచ్చు

**పత్తికొండ,జూలై 29,ప్రభాతవార్త :** విద్యతో ఏదైనా సాధించవచ్చని కావున ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ భ్రమరాంబ అన్నారు. సోమవారం శిక్షసప్తహ్ కార్యక్రమంలో భాగంగా మద్యాహ్న భోజన నిర్వాహకులు మధు కూతురు జన్మదినం సందర్భంగా తిథి భోజనం అనగా శుభదిన సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎవరింట్లో ఏదైనా శుభదినం ఉంటే అలాంటి దాతలు ముందుకొచ్చి ఈ శుభదిన్ సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేయవచ్చని హెచ్ఎం భ్రమరాంబ అన్నారు. సహపంక్తి భోజనాలకు పిల్లల తల్లిదండ్రులు,పిల్లలు,పాఠశాల సిబ్బంది హాజరయ్యారు.

# కస్తూర్బాబాలికల పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ

**పగిద్యాల,జూలై 29, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పగిద్యాలలోని కస్తూ_ర్బాబాలికల పాఠశాలను మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ మండల ఇంజనీర్ వెంకటేశ్వర్లు సోమవారం సందర్శించారు. పాఠశాల భవన నిర్మాణం గురించి ప్రిన్సిపాల్ ఉషతో చర్చించారు. ఈ రోజు ఇసుక వస్తే రేపటి నుంచి ఫస్ట్‌ఫ్లోర్ ఆర్చిచేయడానికి ప్రణాళికను తయారు చేసుకొని వెంటనే ఫైఫ్లోర్ కూడా పూర్తిచేయించి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలనీ ప్రిన్సిపాల్‌కు చూసించారు. ఇప్పటికే చాలా ఆలస్యంజరిగిందనీ, ఇంకా ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంకటనే పూర్తిచేయాలనీ విద్యాశాఖధికారి పి.సుభాన్, మండల ఇంజనీర వెంకటేశ్వర్లు చూసించారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆమని పాల్గొన్నారు.

# ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ

**తుగ్గలి,జూలై 29,ప్రభాతవార్త :** అన్ని దానముల కంటే అన్నదానం గొప్పదని ఎంచి అలాంటి ఆకలి భాదితులకు అండగా నిలిచిన మహిళా నాయకురాలు,ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అని అలాంటి గొప్ప నాయకురాలి పేరును మద్యాహ్న భోజన పథకానికి పెట్టడం చాలా సంతోషంగా ఉందని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు అన్నారు. సోమవారం మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో డొక్కా సీతమ్మ మద్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డొక్కా సీతమ్మ అన్నదానం కంటే గొప్పదనం లేదని చెప్పడమే కాకుండ కుల,మత వివక్షత చూపకుండ నిస్వార్థంగా మాతృప్రేమను అందరికీ పంచిన అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నారు. డొక్కా సీతమ్మ పథకం ద్వారా మద్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. అలాగే విద్యార్థులు ప్రతిఒక్కరు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీవో నెం.77ను రద్దు కోరుతు డి.ఆర్.వో.కు వినతి పత్రం

**నందికొట్కూరు,జూలై 29,ప్రభాతవార్త:** పీజి విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ లేకుండా చేసేందుకు గత వైకాపా ప్రభుత్వం తెచ్చి జీవో 77ను వెంటనే రద్దు చేయాలని కోరుతు ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, జిల్లా కార్యదర్శి లక్కు కార్తీక్ జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, డి.ఆర్.ఓ.పద్మజ లకు వినతి పత్రం అందజేశారు. సోమవారం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు వైకాపా ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వలన రాష్ట్రంలో అనేక మంది పేద విద్యార్థులకు పీజి విద్య దూరం అయిందన్నారు. పాదయాత్రంలో ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో 77ను రద్దు చేసి పీజి విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ అందిస్తామని హామీ ఇచ్చారని కావున వెంటనే జీవోను రద్దు చేసి ఆదుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ నాయకులు వంశీ, పవన్, నరసింహ్మా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం టోల్‌గేట్ వద్ద తెలంగాణ మద్యం పట్టివేత

**శ్రీశైలంప్రాజెక్టు,జూలై29,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం శ్రీశైలంలో టోల్‌గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కోత్తపేటకు చెందిన ఆకుల వంశీకృష అనే వ్యక్తి వద్ద తెలంగానా మద్యం 70 క్వాటర్ బాటిళ్ల స్వాదీనం చేసుకున్నట్లు శ్రీశైలం ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ప్రసాదరావు తెలిపారు.తెలంగాణా మద్యంను తరలించే వ్యక్తి శ్రీశైలంకు చెందిన వారిగా పోలిసులు గుర్తించారు.తెలంగాణా నుండి ద్విచక్రవాహనంపై మధ్య తీసుకోని వస్తున్నరన్న సమాచారం పోలిసులకు తెలియడంతో సిబ్బంది రాఘనాధుడు,బాలకృష్ణ,మహేష్,శంఖర్,అమర్నాధ్‌రెడ్డి,తదితరులు పట్టుకోవడం జరిగిందని తెలిపారు.పట్టుబడిన ముద్దాయిపై కేసు నమొదు చేసి రిమాండుకు పంపడం జరిగిందని తెలిపారు.అదే విధంగా ద్విచక్రవాహనం సీజ్ చేయడం జరిగిందని వివరించారు.

# ఎస్‌సి హాస్టల్ పున:ప్రారంబించాలి

**హొళగుంద,జూలై 29,ప్రభాతవార్త :** ఎస్‌సి హాస్టల్ పున:ప్రారంబించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరంగ,మండల అధ్యక్ష,కార్యదర్శులు సతీష్‌కుమార్,గాదిలింగలు అన్నారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో ఎస్‌సి హాస్టల్‌ను సందర్శించి హాస్టల్‌ను పరిశీలించడం జరిగింది. అనంతరం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో తహశీల్దార్ ప్రసాద్‌రాజుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌సి హాస్టల్‌ను రూ.88లక్షలు ఖర్చుపెట్టి నిర్మించినా విద్యార్థులకు ఉపయోగపడకుండ మూతపడడంతో పేకాట రాయుళ్ల,తాగుబోతులకు అడ్డాగా మారిందన్నారు. హాస్టల్‌లో ఉన్న చెట్లను సైతం నరికేస్తూ పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నారన్నారు. గత ఆరేళ్ల నుండి ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో ఉద్యమాలు,పోరాటాలు నిర్వహిస్తున్నా మండల,జిల్లా స్థాయి అధికారులు నిమ్మకునీరెత్తనట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. మండల కేంద్రంలో ఉన్న హాస్టల్ మూసివేయడంతో విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోలేక విద్యకు దూరమవుతున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎస్‌సి హాస్టల్ పున:ప్రారంబించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శామ్యూల్‌రాజ్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో సమస్యలను పరిష్కారించాలి

**నందికొట్కూరు,జూలై 29,ప్రభాతవార్త:** పట్టణంలోని జగనన్న కాలనీలో నెలకొన్న నీళ్ళు, రోడ్లు, విద్యుత్ వంటి సమస్యలను వెంటనే పరిష్కారించాలని సి.పి.యం.నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సిపియం నాయకులు నాగేశ్వరరావు, పి.పక్కీర్‌సాహెబ్, టి.గోపాలక్రిష్ణ జగనన్న కాలనీలో పర్యటించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు పట్టణ దూర ప్రాంతంలో 2,3, జగనన్న లేఔట్లలో నిర్మించుకున్న లబ్దిదారులకు సమస్యలు వేధిస్తున్నాయని అయిన అధికారులు స్పందించ,డంలేదని, వాటర్ ట్యాంకులకు పైపులైన్ కనెక్షన్లు లేవని, విధ్యుత్ స్థంబాలు వేసిన వాటికి ట్రాన్స్‌పార్మర్లు వేసి కనెక్షన్లు ఇవ్వలేదని దీంతో రాత్రుల యందు కాలనీవాసులు ఇబ్బందులు ఎదర్కోంటున్నారని కావున వెంటనే అధికారులు స్పంధించి వెంటనే సమస్యలను పరిష్కారించాలని లేని పక్షంలో లబ్దిదారులతో కలిసి ఆంధోళనలు చేపడుతామని వారు హెచ్చరించారు. ఈకకార్యక్రమంలో నాయకులు దూదేకుల బాబు, షబ్బీర్, గోకారి, గోపాలు తదితరులు పాల్గొన్నారు,

# పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు విడుదల చేయాలి

**ఆదోని,జూలై 29,ప్రభాతవార్త :** విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు విడుదల చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు అఖండ,జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జునలు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌లో సబ్ కలెక్టర్ శివనారాయణశర్మకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాడమిక్ ఇయర్ ఓపెన్ అయ్యి రెండు నెలలు కావస్తున్నా ఇంతవరకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయలేదన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మద్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. పాఠ్యపుస్తకాలు లేకుండ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా విద్యను భోదిస్తారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రగల్బాలు పలికి విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తాం,విద్యార్థులకు పూర్తిస్థాయిలో విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగ సమస్యల గురించి ఊసే ఎత్తలేని పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రసూల్,వంశీ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**- తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేసిన ఎన్‌డిఏ కూటమి,సిపిఐ,సిపిఎం,రైతుసంఘం నాయకులు**

**హొళగుంద,జూలై 29,ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో దోచుకున్న ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తహశీల్దార్ కార్యాలయం నందు తహశీల్దార్‌కు ఎన్‌డిఏ కూటమి,సిపిఐ,సిపిఎం,రైతుసంఘం నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ భూములు దోచుకోవడంతో కొత్తగా స్కూల్,అంగన్‌వాడీలు, గోడౌన్‌లు నిర్మించాలంటే ప్రభుత్వ స్థలం లేకుండపోయిందన్నారు. కావున ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకున్న వారి ఉనండి రాష్ట్ర ప్రభుత్వం భూములను తిరిగి తీసుకుని కేసులు నమోదు చేయాలని వారు పేర్కొన్నారు. ఒకవేళ ప్రభుత్వ అధికారులు తిరిగి భూములు తీసుకోకపోతే ధర్నాలు చేసి జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు.

# డొక్కా సీతమ్మ పేరుమీద మధ్యాహ్న బడి భోజనం

**మిడుతూరు, జూలై29, ప్రభాతవార్త;**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మద్యాహ్న బడి భోజనం అందించే కార్యక్రమానికి డొక్కా సీతమ్మ పేరుగా నామకరణం చేసింది. అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జగనన్న పేరుమీద మధ్యాహ్నం బడి భోజనం నిర్వహించేవారు. టీడీపీ పార్టీ అధికారం చేపట్టగానే మధ్యాహ్న బడి భోజనానికి డొక్కా సీతమ్మ నామకరణం చేయడం జరిగింది.

# మిడుతూరు జెడ్పీ పాఠశాలలో శిక్ష సప్తాహ్



**మిడుతూరు, జూలై29, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులోని జెడ్పీ పాఠశాలలో శిక్ష సప్తహ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శుభదిన్ భోజన్ ఏర్పాటు చేసినట్లు హెచ్ఎం సాయితిమ్మయ్య తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ప్రత్యేకత ఏమిటంటే ఎవరైనా శుభ కార్యక్రమాలు ఎవరిపేరు మీద అయినా జరపాలని అనుకున్నవారు వారి పేర్లపైన పాఠశాలలో అన్నదానం లేదా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు వారికి కావాల్సిన ఇతర సామగ్రిని ఉచితంగా పంపిణిణ చేయవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఎవరైనా దాతలు ఉపయోగించుకోవచ్చన్నారు. అదేవిధంగా సోమవారం జెడ్పీ పాఠశాలలో తలపెట్టిన ఈ కార్యక్రమానికి విద్యార్థులకు పాయసం ఇవ్వడం జరిగిందని, విద్యార్థులకు పాయసం అందజేసిన దాత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రవీంద్రనాథ్‌రెడ్డి అని హెచ్ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో లింగస్వామి మృతి

**కర్నూలు హాస్పిటల్, జూలై 29, ప్రభాతవార్త:** ప్రభుత్వ సర్వజన వైద్యశాల యందు ఆఫీసు అటెండర్ అండ్ ఎల్ఏగా విధులు నిర్వహిస్తున్న కె లింగస్వామి సోమవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ సర్వజన వైద్యశాల పర్యవేక్షకులు డా.సి ప్రభాకర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి ప్రభుత్వం తరుపున మట్టి ఖర్చులకు రావాల్సిన పైకం రూ.25 వేలు వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆఫీస్ అకౌంటెంట్ కుమార్‌స్వామి, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలు నాయక్, రాష్ట్ర ఈసి మెంబరు ఖాజాముద్దీన్, సురేష్, మరియు యూనియన్ నాయకులు హరిచంద్రనాయుడు, సుందర్‌రాజు, నరసింహులు, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ హెపటైటీస్ దినోత్సవ అవగాహన సమావేశం

**కర్నూలు హాస్పిటల్, జూలై 29, ప్రభాతవార్త:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.వై ప్రవీణ్‌కుమార్ అధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతిసంవత్సరం జూలై 28న నిర్వహించబడుతుందని ప్రపంచ హైపటైటిస్ దినోత్సవం 2024 యొక్క థీమ్ చర్య కోసం సమయం. ప్రపంచ వ్యాప్తంగా హెపటైటీస్‌ను ఎదుర్కోవడానికి తక్షణ నిర్ణయాత్మక చర్యల యొక్క క్లిష్టమైన అవసరాన్ని వివరిస్తుంది. హెపటైటీస్ సంబంధిత అనారోగ్యంతో ప్రతి 30 సెకండ్లకు ఒక వ్యక్తి మరణిస్తున్నాడనే భయంకరమైన ఘనాంకం ద్వారా ఈచర్యకు పిలుపునొక్కి చెప్పబడింది. హెపటైటీస్ అనేది కాలేయం యొక్క వాపు ఇది తరుచు వైరల్ ఇన్ఫెక్షన్‌ల వల్ల వస్తుంది. మద్యం సేవించడం, కొన్ని మందులు, స్వయం ప్రతిరక్షక వ్యాధులు వంటి ఇతర కారణాల వల్ల కూడ వస్తుంది. కాలేయం అనేక ముఖ్యమైన విధులకు బాధ్యత వహించే ఒక ముఖ్యమైన అవయవం. హెపటైటీస్ ద్వారా ప్రభావితమైనప్పుడు రాజీ పడుతుంది. ఇది తీవ్రమైన ఆరోగ్యపరిణామాలకు దారితీస్తుంది. హెపటైటీస్ వైరస్ యొక్క ఐదు ప్రధాన జాతులు ఉన్నాయి. ప్రతిఒక్కటి ప్రత్యేక లక్షణాలు కలిగి ఉంటాయి. హెపటైటీస్ ఏ, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, హైపటైటిస్ డి, హెపటైటిస్ ఈ వీటిలో హెపటైటిస్ బి,మరియు సి సర్వసాధారణం. ప్రపంచ ఆరోగ్యంపై అత్యంత ముఖ్యమైన ప్రభావాన్ని చూపుతాయి. ఈరెండు జాతులు కలిపి సంవత్సరానికి 1.3 మిలియన్ల మరణాలు మరియు 2.2 మిలియన్ల కొత్త ఇన్ఫెక్షన్‌లకు కారణమవుతాయని పేర్కొన్నారు.

## పింఛన్ పంపిణిలో నిర్లక్ష్యం వహించరాదు

**కొత్తపల్లి, జూలై 29, ప్రభాతవార్త:** ఆగష్టు 1 నుండి ప్రారంభమయ్యే సామాజిక పెన్షన్ పంపిణిలో నిర్లక్ష్యం వహించరాదని నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలుంటాయని ఎంపీడీఓ జవహర్‌బాబు తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ ఆగష్టు 1న ప్రారంభమయ్యే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణిలో అలసత్వం వహించరాదన్నారు. పెన్షన్ దారులకు ముందస్తు సమాచారం అందించి ఎట్టి పరిస్థితుల్లో ఆగష్టు 1న 100 శాతం పెన్షన్ పంపిణి పూర్తిచేయాలన్నారు. పెన్షన్ పంపిణిలో సిబ్బంది సకాలంలో పంచక అలస్యం చేస్తే వారిపై శాఖపరమైన చర్యలుంటాయన్నారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామాలకు కేటాయించి స్పెషల్ అఫీసర్లు అందరు శ్రద్ద వహించాలన్నారు.

## విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్‌లను వెనక్కు తీసుకోవాలి

**కర్నూలు విద్య, జూలై 29, ప్రభాతవార్త:** గత వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు ఇవ్వడం వల్ల విద్యార్థులు అశ్లీలత, విడియోగేమ్‌లు చేడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారు. కావునా ఈ ట్యాబ్‌లను ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి రాజేష్, యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కన్వీనర్ ఉదయ్ కుమార్, పిఎస్‌యు జిల్లా జిల్లా కార్యదర్శి సురేష్ సోమవారం ప్రజావేదికలో జిల్లా కలెక్టరు రంజిత్ బాషకు వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బైజూస్‌లో కొన్ని కోట్లతో ఒప్పందం చేసుకున్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వారి నైపుణ్యం కొరక ఇచ్చిన ట్యాబ్‌ల వల్ల మంచి విషయాలకంటే చెడు విషయాలకే ఎక్కువ ప్రాబల్యం అవుతున్నారు. ఈకార్యక్రమంలో నాయకులు విజయ్, ఆశోక్, నితిన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బలిజ వివాహ పరిచయ వేదికలను విస్తృతం చేయాలి

**అవుకు, జూలై 29, ప్రభాతవార్త:** ఉచిత బలిజ వివాహ పరిచయ వేదికలను నియోజకవర్గ స్థాయిలో విస్తృతం చేయాలని నంద్యాల జిల్లా కాపు బలిజ సంక్షేమ సేన అధ్యక్షులు దంతెల రమణ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం కర్నూలు నగరంలోని మౌర్య ఇన్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఉచిత బలిజ వివాహ పరిచయ వేదిక విజయవంతం అయిందని ఆయన తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నియోజకవర్గ స్థాయిలో విస్తృతం చేస్తే బలిజ సంఘీయులలో తమ పిల్లలకు వివాహం చేయడానికి సులువుగా ఉంటుందని ఆయన అన్నారు. బలిజలు తమ పిల్లలకు వివాహం చేయడానికి చాల ఇబ్బందిపడుతూ ప్రైవేట్ మ్యాట్రిమోనిలకు వేలాది రూపాయలు డబ్బులు చెల్లిస్తు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించాలని వారు అన్నారు. కర్నూలు పట్టణంలో నిర్వహించిన ఉచిత బలిజ వివాహ పరిచయ వేదికను విజయవంతం చేసినందుకు బలిజీయులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రోపా అధ్యక్షుడు చింతలపల్లి రామకృష్ణ, జనరల్ సెక్రెటరీ కోనేటి వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపారు.

## గురురాఘవేంద్ర ప్రాజెక్టులకు నీరు వదలండి

**-మాజీ ఎల్ఎల్‌సి డైరెక్టరు గడ్డం నారాయణరెడ్డి**

**నందవరం, జూలై 29, ప్రభాతవార్త:** నందవరం మండలంలోని గురురాఘవేంద్ర ప్రాజెక్టులకు తుంగభద్ర నది ఎత్తిపోతల ద్వారా నీరు నింపాలని మాజీ ఎల్ఎల్‌సి డైరెక్టరు గడ్డం నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన స్వగృహం నందు విలేఖరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నందవరం మండలంలోని తుంగభద్ర నది ఒడ్డున కైరవాడి, గంగవరం, చిన్నకొత్తిలి పంప్‌హౌస్‌ల ద్వారా చిలకలదోన, పూలిచింత సాగునూరు రిజర్వాయర్‌లకు తక్షణమే నీరు నింపే కార్యక్రమం అధికారులు చేపట్టాలన్నారు. ఈ మూడు ఎత్తిపోతల పథకాల ద్వారా సుమారు 14 వేల ఎకరాలకు రైతులకు సాగునీరు అందుతుందన్నారు. తుంగభద్ర నదిలో నీరు పుష్కలంగా ఉన్నా రిజర్వాయర్‌లలో మాత్రం నీరులేని దౌర్భాగ్యపరిస్థితిలో అధికార ప్రభుత్వం ఉందన్నారు. ఒకపక్క అరకొర వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు రిజర్వాయర్‌లకు నీరు పంపిణి చేయకుండా తమదైన శైలీలో వ్యవహరిస్తున్నారని ఆయన మండిపాటి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రిజర్వాయర్‌లకు నీరు నింపాలన్నారు. రైతుల పక్షాన మద్దతుగా పెద్ద ఎత్తున అందోళన చేయడం ఖాయం.

## ప్రజల అవసరాలను తీర్చడంలో విఫలమవుతున్న మున్సిపల్ యంత్రాంగం

**ఆదోని,జూలై 29,ప్రభాతవార్త :** ప్రజల అవసరాలను తీర్చడంలో మున్సిపల్ యంత్రాంగం పూర్తిగా విఫలమవుతుందని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రమేష్ యాదవ్ అన్నారు. గత 40రోజుల నుండి స్థానిక ఎమ్మిగనూరు సర్కిల్ వద్దనున్న శౌచాలయంపై పలుమార్లు మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లినా ఇంతవరకు స్పందించకపోవడంతో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు ప్రజాధనాన్ని ఉపయోగించే క్రమంలో విఫలమవుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. పట్టణవ్యాప్తంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం అంతంతమాత్రంగానే ఉందన్నారు. బహిరంగ మల,మూత్ర విసర్జన నిర్మూలించాలనే ఉద్దేశ్యంతో శౌచాలయం నిర్మించారని నిర్మించిన ఏడాదిపైగా కావస్తున్నా తాళం వేసి ఉంచారన్నారు. రద్దీ ప్రదేశంలో శౌచాలయంకు తాళం వేసి ఉండడం వలన నిరుపయోగంగా మారిపోయిందన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు దిలీప్‌దోకా మాట్లాడారు. మున్సిపల్ అధికారులు దీనిని గమనించి ముఖ్యఅతిథిని పిలిచి ప్రారంభోత్సవం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతిరావు,పట్టణ అధ్యక్షుడు సాయినాథ్,యువజన కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ దేవిశెట్టి వీరేష్,విద్యార్థి నాయకులు శ్రీనిత్ తదితరులున్నారు.

## బాలికలు అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వుండాలి

**పగిడ్యాల, జూలై 29, ప్రభాతవార్త :** బాలికలు అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వుండాలనీ పాఠశాల ప్రధానోపధ్యాయులు కె.మధుసూదనరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శేషమ్మ అన్నారు. అంగన్వాడీ టీచర్ల అద్వర్యంలో సోమవారం స్థానిక జెడ్పీపాఠశాల బాలికలు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా జెడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూధనరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శేషమ్మ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వుండటంతోపాటుకొత్త వారితో మాట్లాడకూడదన్నారు. గుర్తుతెలియనీ వ్యక్తుల వాహనాలలోగానీ తినుబండారాలు కానీ తినరాదన్నారు. సెల్‌ఫోన్లోగానీ, వాట్సాప్,ఇంటర్‌నెట్ లో కొత్త వ్యక్తులతో పరిచయాలు పెంచుకోరాదనీ, తరచుగా మాట్లాడరాదన్నారు. గుడ్‌టచ్ బ్యాడ్ టచ్‌ను గుర్తించాలనీ వారు అన్నారు.ఈ కార్యక్రమంలో అంగ్వాడీ టీచర్లు సునీత, వరలక్ష్మి పాఠశాలల బాలికలు పాల్గొన్నారు.

## ముగిసిన శిక్ష సప్తహ్ కార్యక్రమాలు

**హొళగుంద,జూలై 29,ప్రభాతవార్త :** హొళగుంద మండలంలో శిక్ష సప్తహ్ కార్యక్రమాలు చివరిరోజైన సోమవారం తిథి భోజనం కార్యక్రమంతో ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వందవాగిలి గ్రామంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ హనుమంతమ్మ తరుపున శేషన్న,మాజీ సర్పంచ్ పంపారెడ్డి,రాజగోపాల్‌రెడ్డి,బొంపల్లి నాగప్ప,మేలిగిరి, కరలింగ,గజ్జప్ప,వెంకోబ,అబ్దుల్లా, నరసన్న,గోవిందప్పలు హాజరయ్యారు. తిథి భోజనాన్ని బొంపల్లి నాగప్ప విద్యార్థులకు ఏర్పాటు చేయడం జరిగింది. ఎల్లార్తి గ్రామంలో ఎంపిపి కన్నడ పాఠశాల విద్యార్థులకు శుభదిన తిథి భోజనంలో భాగంగా యువనేత ఎస్‌కె గిరి పౌష్టికాహారం ఏర్పాటు చేశారు. కోగిలతోట గ్రామంలో విద్యాశాఖాధికారులు ఎంఈఓలు సత్యనారాయణ,జగన్నాథంలు తిథి భోజనం కార్యక్రమంలో పాల్గొని పర్యవేక్షించారు. ఉపాధ్యాయులు కలాంభాషా,ఈరన్న,జంబునాథ్,సుమిత్రభాయి పాల్గొన్నారు.

## పంప్‌హౌస్ ప్రాంతాన్ని పరిశీలించిన డిఎస్‌పి

**:-పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అధికారులు**

**:-నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామన్న పోలీసులు**

**మాధవరం(మంత్రాలయం),జూలై 29,ప్రభాతవార్త:**మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న జిఆర్‌పి పంప్‌హౌస్‌లో విలువైన సామాగ్రిని ఎవరో గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడంతో ఇరిగేషన్ అధికారులు మేల్కొన్నారు.సోమవారం ఇరిగేషన్ ఏఈఈ హరిప్రసాద్,ఇంఛార్జ్ డిఎస్‌పి నారాయణస్వామి ఆధ్వర్యంలో పంప్‌హౌస్ ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఎవరైనా ధ్వంసం చేశారా లేక చోరీకి పాల్పడ్డారా వివరాలను డిఎస్‌పి సేకరించారు.పంప్‌హౌస్‌లో సుమారు రూ.10 లక్షల విలువైన సామాగ్రిని ధ్వంసం చేసినట్లు గుర్తించారు.అధికారులు స్థానిక మాధవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.అనంతరం డాగ్‌స్క్వాడ్,ఫింగర్‌ప్రింట్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.త్వరలోనే నిందితులను పట్టుకొని శిక్షిస్తామని డిఎస్‌పి తెలియజేశారు.వీరివెంట సిఐ ప్రసాద్,ఎస్ఐ కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

## విద్యారంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**ఆదోని రూరల్,జూలై 29,ప్రభాతవార్త :** విద్యారంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప అన్నారు. సోమవారం మండల ఇంచార్జ్ ఎంపిడిఓకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. జీఓ117రద్దు చేయాలి,55జీఓ ప్రకారం టీచర్లను కేటాయించాలి,1-5తరగతులు ఒకే పాఠశాలగా నడపాలని,హైస్కూల్ నందు రెండు మీడియంలు తదితర డిమాండ్లను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి కొత్త ప్రభుత్వానికి నివేదించాలని కోరగా స్పందించిన ఎంపిడిఓ ఈ సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామని హామీ ఇచ్చారు. యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రామాంజనేయులు, మల్లికార్జున,నాయకులు రుద్రముని,ఉరుకుందయ్య,కృష్ణుడు,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**దేవనకొండ,జూలై 29,ప్రభాతవార్త :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని టిడిపి నాయకులు మల్లికార్జునగౌడ్ నిర్వాహకులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని నెల్లిబండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మద్యాహ్న భోజనంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం తప్పనిసరిగా విద్యార్థులకు భోజనం అందించాలన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సహాయం అందించిన జనసేన సైనికులు

**దేవనకొండ,జూలై 29,ప్రభాతవార్త :** హాలహర్వి మండలం గూళ్యం గ్రామానికి చెందిన పింజరి కాసీం సాబ్ సేకమ్మ దంపతులు చనిపోవడంతో తల్లిదండ్రులు లేక అనాథలైన ముగ్గురు పిల్లలకు దేవనకొండ మండలానికి చెందిన జనసేన పార్టీ నాయకులు రిటైర్డ్ హెచ్ఎం ఉచ్చీరప్ప,ఎక్స్ ఆర్మీ రామాంజనేయులు,ఆర్మీ శ్రీకాంత్,హరికృష్ణ,ఉసేన్‌లు రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. నెలరోజుల క్రితం తల్లిదండ్రులు కోల్పోయిన ఈ బాలికలకు ఎటువంటి ఆధారం లేకపోవడంతో ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ముమ్మంద కూడా ఆ కుటుంబానికి సహాయం చేయడానికి తమవంతు సహకారం ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు కోల్పోయి అనాధలుగా మిగిలిన పిల్లలను కనికరించి మానవతా దృక్పథంతో ప్రతిఒక్కరూ ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ముందుకు రావాలన్నారు.

## మానసిక వైకల్యం గల పిల్లలకు ఫిజియోథెరపీ చాలా ముఖ్యం

**ఆలూరు,జూలై 29,ప్రభాతవార్త :** మానసిక వైకల్యం గల పిల్లలకు ఫిజియోథెరపీ చాలా ముఖ్యమని భవిత కేంద్రం ఉపాధ్యాయుడు రామదాసు,ఎంఈఓ-1 కోమలాదేవిలు అన్నారు. సోమవారం ఆలూరు భవిత కేంద్రం నందు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకి రాష్ట్ర పథక సంచాలకుల వారి ఉత్తర్వుల మేరకు ఫిజియోథెరపీ క్యాంపు ప్రారంభించారు. ఈ క్యాంపుకు 15మంది పిల్లలు హాజరయ్యారు. ఈ సందర్భంగా భవిత కేంద్రం ఉపాధ్యాయుడు రామదాసు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు పిల్లలు అయినటువంటి శారీరక లోపం,మస్తిష్క పక్షవాత,శారీరక అభివృద్ధి కొరకు ఫిజియోథెరపీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఎంఈఓ-1 కోమలాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం భవిత కేంద్రాలు ఏర్పాటు చేయడం,వారి వైకల్యానికి తగినట్లుగా ఉపకరణాలు అందించడం,పాఠశాలలో చదివే సిడబ్ల్యుఎస్ఎన్ పిల్లలకి వారి లోపంకు తగ్గట్లుగా అలవెన్స్ అందించడం జరుగుతుందన్నారు. మీ పిల్లలకి ఫిజియోథెరపీ ప్రైవేటుగా చేయించుకోవాలంటే గంటకు రూ.300లు నుండి రూ.400లు తీసుకుంటారన్నారు. కానీ భవిత కేంద్రంలో ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సోమవారం ఇక్కడ క్యాంపు జరుగుతుందన్నారు. ఫిజియోథెరపిస్టు సోమశేఖర్ మాట్లాడుతూ శారీరక వ్యాయామం ఉన్నది ఒక్కొక్క పిల్లోడికి ఒక్కొక్క విధంగా చేయాలి కాబట్టి తల్లిదండ్రులు కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇక్కడ ఏవైతే వ్యాయామాలు చేస్తామో ఆ వ్యాయామాలు సలహాలు,సూచనలు ఇంటి దగ్గర మీ పిల్లలకి తప్పకుండ రోజు ఉదయం,సాయంత్రం రెండుసార్లు చేస్తూ ఉండాలని పిల్లల్లో మార్పు అనేది నిధానంగా వస్తుంది కాబట్టి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు పిల్లలకి సహాయ,సహకారాలు అందిస్తూ వారి అభివృద్ధిలో మనమందరం పాటుపడాలని తెలియజేశారు. దివ్యాంగులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన వైసిపి కార్యకర్తలు

**పెద్దకడుబూరు,జూలై 29,ప్రభాతవార్త :** మండల పరిధిలోని జాలవాడి,పెద్దకడుబూరు గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. సోమవారం సాయంత్రం టిడిపి అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి నివాసంలో జాలవాడి గ్రామానికి చెందిన చెన్నప్ప,పెద్దకడుబూరు గ్రామానికి చెందిన జగతప్ప,దేవసహాయం తదితర వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. వీరికి రమాకాంత్‌రెడ్డి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిడిపి పార్టీలో చేరుతున్నట్లు వారు విలేకర్లకు తెలిపారు. తమ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని రమాకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాలవాడి టిడిపి నాయకులు ముక్కన్న,కమ్మగిరి,పెద్దకడుబూరు టిడిపి నాయకులు జయపాల్,ఇమ్మానియేల్ ఆశప్ప,ఆదాము తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు శుభదీన్ బోజనం ప్రారంభం

**ఆత్మకూరు జూలై29,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిలు విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిద్దే విదంగా ప్రభుత్వ ఆశయమని టిడిపి నాయకులు బికెఎం.కలిముల్లా, ఎంకే.జహిరుద్దిన్‌లు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని కొత్తపేట కాలనీలో ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు మద్యాహ్న బోజన పథకం క్రింద శుభదీన్ బోజన కార్యక్రమాని ప్రారంభించారు. ముందుగా విద్యార్థులకు స్వీట్లు, నాణ్యమైన పౌష్టికాహారంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని విదాలుగా ప్రభుత్వం మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులకు స్కూలు యూనిఫామ్, బూట్లు, బ్యాగులతో పాటు ప్రభుత్వం అందించే చిక్కిలు, పౌష్టికాహార పథకంను అమలు చేసే విదంగా టిడిపి ప్రభుత్వం ముందుకు వెళ్తాందని తెలిపారు. ముఖ్యంగా శ్రీశైలం నియోజకవర్గంలో విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తు వారి బావితరాల భవిష్యత్‌ను తీర్చిదిద్దే విదంగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలలో అన్ని విదాలుగా అభివృద్ధి చేసే దిశగా ముందుకు వెళ్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు షఫివునిసా, బషీర్‌అహ్మద్, రఫిక్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం, మహానంది పుణ్యక్షేత్రాలలో అన్నదాన సత్రాలకు సహకరించండి

**ఆత్మకూరు జూలై29,ప్రభాతవార్త:** శ్రీశైల నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం,మహానంది, దేవస్థానాల పరిధిలో లంబాడి, సుగాలిలకు అన్నదాన సత్రాలను ఏర్పాటు చేసే విదంగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకరించాలని ఆల్ ఇండియా బంజార సేవ సంఘం నంద్యాల జిల్లా గౌరవసలహాదారుడు కేతావత్ బాలునాయక్, జిల్లా ఉపాధ్యాక్షులు దశవత్ రాంబాలాజీనాయక్, ఆత్మకూరు మండల అధ్యక్షులు నాగస్వామి నాయక్, ఉపాధ్యాయులు రమేష్‌నాయక్‌లు పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలోని ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి స్వగృహంలో ఆల్ ఇండియా బంజారా హక్కుల సేవ సంఘం ఆధ్వర్యంలో గజమాల, శాలువలతో ఘనంగా సత్కరించారు. నియోజకవర్గంలో ఉన్న లంబాడి, సుగాలిల సమస్యలను పరిష్కరించే విదంగా కృషి చేయాలని అన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి లంబాడి, సుగాలిలకు మహ పుణ్యక్షేత్రాలలో స్థలాని కేటాయించి అన్నదాన సత్రంను కట్టించే విదంగా ప్రత్యేక చొరవ కల్పించాలని ఆల్ ఇండియా బంజార హక్కుల సంఘం నాయకులు ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించి స్థలం పరిశీలన చేసి సహకరించే విదంగా ముందుంటానని తెలిపారు. వెంటనే సభ్యులు అందరు కలసి ఎంఎల్ఏకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బంజార హక్కుల సంఘం నాయకులు ఆర్గనైజింగ్ సెక్రటరి మల్లికార్జున నాయక్, జాయింట్ సెక్రటరి జరపాల దశరథనాయక్, బద్దు నాయక్, రాజేష్ నాయక్, దుర్గా నాయక్, నందు నాయక్, కిరణ్ నాయక్, జరపాల చిన్న రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## బయోమందులను అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు

**గోనెగండ్ల జూలై 29 ప్రభాతవార్త :** అనుమతి లేని బయోమందులను అమ్మకాలు జరిపితే ఆ దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ,ఏవో హేమలత హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఫెస్టిసైడ్ షాపులను వారు ఆకస్మిక తనిఖీ చేశారు.బడేసావలి ట్రేడర్స్,మల్లికార్జున స్వామి ట్రేడర్స్‌లతో పాటు మరి కొని షాపులను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.పీసీ.జీ2,జీ3, సర్టిఫికేట్‌లను పరిశీలించారు.అనంతరం ఫెస్టిసైడ్ డీలర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫెస్టిసైడ్ డీలర్లు తప్పని సరిగా అమ్మకాలు జరిపే మందులకు సంబందించిన పీసీలను తమ దగ్గర ఉంచుకోవాలని సూచించారు.అలాగే స్టాక్ రిజిస్టార్ బోర్డును ప్రతి రోజు అప్‌డేట్ చేయాలని రైతులకు తప్పని సరిగా రసీదు ఇవ్వాలన్నారు.బయోమందులకు సంబందించిన జీ2,జీ3, సర్టిఫికేట్ ఉన్న మందులను మాత్రమే అమ్మలని సూచించారు. డీలర్‌లు,వ్యవసాయశాఖ షఫి,మల్లికార్జున,మహేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## గోనెగండ్లలో అనుమానిత డెంగ్యూ కేసు

**-గ్రామంలో ఈగలు,దోమలు ప్రభలకుండా ఫాగింగ్**

**గోనెగండ్ల జూలై 29 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని మూడు సచివాలయం పరిధిలోని సోమవారం ఒకటి అనుమానిత డెంగ్యూ కేసు నమోదు కావడంతో వైద్యసిబ్బంది,పంచాయతీ సిబ్బంది ఆపరిసర ప్రాంతంలో నివాసం ఉంటున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించారు.అలాగే ఇంటింటికి వెళ్లి లార్వ,నీరు నిలువ ఉన్న డ్రమ్ములను గచ్చులను పరిశీలించారు.అపరశుభ్రంగా ఉన్న నీటిని చల్లివేశారు.అలాగే దోమల నివారణ కోసం ఫాగింగ్ చేశారు.డెంగ్యూ సోకినట్లు ఉన్న అనుమానిత కుటుంబసభ్యుల దగ్గరకి వెళ్లి వారి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు.వైరల్ ఫివర్‌గా నిర్ధారణకు వచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది సూపర్‌వైజర్ హనుమంతు,సుధాకర్,ఏఎన్ఎం ప్రమీల,మాధవి పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 19 అర్జీలు స్వీకరణ



**కర్నూలు మున్సిపల్, జూలై 29, ప్రభాతవార్త:** నగర పాలకలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 19 అర్జీలను ప్రజల నుంచి స్వీకరించినట్లు ఎస్ఈ వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఫిర్యాదుల పరిష్కార వేదికలో కొన్ని అర్జీలు ధర్మపేట రైల్వే బ్రిడ్జి వద్ద ఐదు నెలల క్రితం నిర్మించిన మరుగుదొడ్లకు తలుపులు విరిగిపోయాయని నాసిరకమైన పనులు చేసిన గుత్తేదారుడిపై చర్యలు తీసుకోవాలని ధర్మపేన ఏరియా వాసులు సంక్షేమ సంఘం నాయకులు డి రాజు కోరారు. టీడ్కో ఇళ్ళకోసం కట్టిన డిడిల నగదు వెనక్కు ఇవ్వాలని గరిబ్ నగర్ వాసులు ఎం బషిరున్నిసా అర్జీ ఇచ్చారు. తనకు తెలియకుండా తన స్థలంలో డ్రైనేజీ కాల్వ, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారని, ఇది ప్రైవేట్ స్థలమని అక్కడ నిర్మాణాలు చేపడుతుండగా పరిసరాల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని శ్రీనివాసనగర్‌కు చెందిన ఎస్ వెంకటప్రసాద్ ఫిర్యాదు చేశారు. ఆరోర నగర్ నందు మాంసపు అమ్మకం దార్లు వ్యర్థాలను డ్రైనేజి కాల్వలో వేస్తున్నారని తద్వారా చుట్టుపక్కల దుర్వాసన వస్తుందని డి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. పెద్దమార్కెట్ లక్ష్మీనరసింహస్వామి ఆలయం దగ్గర ఓ వ్యక్తి పశువులను ఉంచి రహదారులను అపరిశుభ్రం చేసి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తున్నారని ఉమ్మన తెలుగు విజయ్‌కుమార్ ఫిర్యాదు చేశారు. మామిదాలపాడు గీతా ముఖర్జీనగర్ స్టాంటన్‌పురం ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని టిడిపి క్లస్టర్-6 ఇంచార్జీ వై పరమేశ్వర్‌రెడ్డి కోరారు.

## దుఖాణాలు హద్దులు దాటిన వారిపై చర్యలు

**శ్రీశైలంప్రాజెక్టు,జులై29,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానంలో లలితాంభిక వాణిజ్యా సముదాయంలోని దుఖాణాదారులు హద్దులు దాటి దుఖాణాలు నడిపే వారిపై సోమవారంనాడు శ్రీశైలదేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు సూచనల మేరకు ఈఈ రామకృష్ణ,సహయ కార్యనిర్వహణాదికారి ఫణిధర్‌ప్రసాద్‌లు చర్యలు చేపట్టారు.దేవస్థానం ఉచిత దర్శనం క్యూలైన్లకు ఎదురుగా ఉన్నా దుఖాణాదారులు దేవస్థానం నిబందనలకు విరుద్ధంగా దుఖాణాలు ముందుకు జరిపి వ్యాపారం చేస్తుండగా వారిపై చర్యలకు ఉపక్రమించారు.తక్షణమే అక్రమణ చేసిన స్థలాంను ఖాళీ చేయాలని దుఖాణాదారులకు సూచన చేస్తు ఖాళీ చేయని యెడల జేసిపితో తొలగించడం జరుగుతుందని తెలిపారు.అదే విధంగా దుఖాణాదారులు భక్తులకు ఇబ్బంది కలిగే విధంగా స్థలంను అక్రమిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కన్నారు.దుఖాణాదారులందరు దేవస్థానంకు సహకరించాలని కోరారు.

## అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి..!

**- సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ**



**ఆదోని,జూలై 29,ప్రభాతవార్త :** పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా గడువులోగ పరిష్కారించాలని సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాయలంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువులోపు నాణ్యతగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ చూడాలన్నారు. వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జీదారులకు సంతృప్తి పరిచేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలనాధికారి శేషయ్య,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య,డిఎల్‌డిఓ నాగేశ్వరరావు,ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి,డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి,ఆర్టీసి డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ, ఆర్టీఓ నాగేంద్ర,గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర్లకు వైభవంగా పల్లకి మహోత్సవం

**బనగానపల్లెరూరల్, జూలై 29, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా శ్రీ స్వామిఅమ్మవార్లకు వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపంలో వేంచేపుచేసి శ్రీ స్వామిఅమ్మవార్లకు శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా ఆలయ ప్రాంగణంలో పల్లకిసేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ క్రమశిక్షణకు మారుపేరు...

**ఆదోనిలీగల్, జూలై29, ప్రభాతవార్త;** ఎన్‌సీసీ అనేది విద్యార్థులకు విద్య, ఉద్యోగాల్లో కూడా చాలా ఉపయోగపడుతుందని, మానవ జీవిత క్రమశిక్షణకు మారుపేరుగా ఉందని వన్ఏ మెడికల్ ఎన్‌సీసీ కర్నూలుకు చెందిన మేనేజర్ వ.వంశీచైతన్యరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆదోని పట్టణంలోని మున్సిపల్ మైదానంలో ఎన్‌సీసీ విద్యార్థులకు డ్రిల్లింగ్‌తో పాటు సీ సర్టిఫికెట్ కోసం 2 సంవత్సరాలపాటు 8, 9వ తరగతి విద్యార్థులకు ఎన్‌రోల్‌మెంట్ చేసుకున్నారు. నెహ్రూ మెమోరియల్ పాఠశాల ఎన్‌సీసీ అధికారి ఎం.అనిల్‌కుమార్, మున్సిపల్ హైస్కూల్ కేర్‌టేకర్ ఉరుకుందప్పల ఆధ్వర్యంలో గ్రౌండ్‌లో ఎన్‌సీసీ నియామకాలు జరిగాయి. హాజరైన విద్యార్థులకు రన్నింగ్ మెడికల్ పరీక్షలు నిర్వహించి ఎంపిక చేశారు. అనంతరం మేజర్ చైతన్యరెడ్డి మాట్లాడుతూ ఎన్‌సీసీకి యూత్ వింగ్ ఆఫ్ ఇండియా ఆర్మ్‌డ్ ఫోర్సెస్ అని పేరున్నట్లు చెప్పారు. ప్రస్తుతం యువత ఎన్‌సీసీలో రాణించి సమాజసేవలతో పాటు ఉద్యోగాల్లో కూడా బంగారు భవిష్యత్‌ను పొందాలని సూచించారు. వీరికి అనంతపురం జిల్లా బ్రాహ్మణపల్లిలో పది రోజులపాటు ఎన్‌సీసీ ట్రైనింగ్ కూడా ఉంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కర్నూలుకు చెందిన ఎన్‌సీసీ పీఐసీ సిబ్బంది రాజేష్‌కుమార్, సంజయ్‌కుమార్‌లతో పాటు రాజేంద్రసింగ్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు అల్పాహారం పంపిణీ

**వెల్దుర్తి,జులై29,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని నిరుపేదలకు సోమవారం హెల్పింగహ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహనాయుడు ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా సొసైటీ కార్యాలయంలో ఆయన సొసైటీ సభ్యులు ఈశ్వరయ్య,అంజితో కలిసి నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హరిసింహనాయుడు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు తమకు తగినంతగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.దీంతో నిరుపేదలకు ఎంతో కొంత మేలు జరుగుతందన్నారు.పుణ్యకార్యమని ఆయన తెలిపారు.

## వెల్దుర్తి మండలంలో శిక్షాసప్తహ్ కార్యక్రమం

**వెల్దుర్తి,జులై29,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలోని రామళ్లకోట,ఎస్.బోయినపల్లిలో శిక్షాసప్తహ్ కార్యక్రమంలో భాగంగా తిథి భోజన్,శుభ్‌భోజన్ అధికారులు,గ్రామపెద్దలు నిర్వహించారు.ఈ సందర్భంగా రామళ్లకోట ఎంపిపిఎస్ పాఠశాలలో మండల తహశీల్దార్ అనంతఆచారి,ఎంఇఓలు ఇందిర,రమేష్, గ్రామపెద్దలు రామక్రిష్ణఆచారి,వెంకటరమణ మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి రుచి చూశారు.విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు,పెన్నులు అందించారు. **ఎస్.బోయినపల్లిలో శిక్షా సప్తహ్ కార్యక్రమం :** మండలంలోని ఎస్.బోయినపల్లి గ్రామ హైస్కూల్‌లో గ్రామపెద్దలు యన్.కాంతారెడ్డి, హెచ్ఎం, ఉపాధ్యాయులు,విద్యార్థినీ,విద్యార్థుల తల్లులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం గ్రామపెద్దలు,విరాళాల దాతలతో,విద్యార్థులతో కలిసి సహంపక్తి భోజనం చేశారు.

## జిల్లాలో ఎరువుల కొరత లేదు... కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**నంద్యాల టెక్కె 29 జూలై, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలో ఎక్కడా ఎరువుల కొరత లేదని కృత్రిమ ఎరువుల కొరత సృష్టించినా, అధిక ధరలకు ఎరువులు అమ్మినా ఎరువుల దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి వై.వీ.మురళీకృష్ణ హెచ్చరించారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాద్‌రావుతో కలిసి నంద్యాల రైల్వేస్టేషన్‌కు వచ్చిన ఎరువుల వ్యాగెన్లను పరిశీలించారు. క్రిభ్కో, ఫ్యాక్ట్ కంపెనీల సేల్స్ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు 1150 మెట్రిక్ టన్నుల డీఏపీ, 1650 మెట్రిక్ టన్నుల 10.26.26, ఫ్యాక్ట్ కంపెనీకి చెందిన 1329 టన్నుల 20.20.00 వచ్చాయని ఇందులో మార్క్‌ఫెడ్‌కు 575మెట్రిక్ టన్నుల డీఏపీని కేటాయించడం జరిగిందన్నారు. అన్ని కంపెనీల సేల్స్ అధికారులు ముందస్తుగా ఎరువుల వ్యాగెన్ల సమాచారం అందించాలని అలాగే వాస్తవ పంపిణీ నివేదికను అందజేయాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా ఖరీఫ్‌లో 2.36లక్షల హెక్టార్లల్లో రైతులు వివిధ పంటలు సాగు చేశారని ఇందుకుగాను 1.70లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం అవుతాయని ప్రస్తుతం 91704 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతుల అవసరాలకు అనుగు ణంగా మరియు వినియోగాన్ని బట్టి మరిన్ని ఎరువులు జిల్లాకు తెప్పిస్తామని ఆయన వివరించారు.

## ఈనెల 31న పట్టుబడిన వాహనాలు వేలం

**- సెబ్ శాఖ సిఐ మారుతిరావు**

**ఆత్మకూరు జూలై29,ప్రభాతవార్త:** ఈనెల 31వతేదిన ఆత్మకూరు పట్టణంలోని అక్కిరాజు కాలనీలో ఎస్ఈబిశాఖ ఆధ్వర్యంలో అక్రమ మద్యం తరలిస్తూ ఎక్సైంజ్ శాఖలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను ఉదయం 11గంటలకు వేలం ప్రకటన ప్రారంభం జరుగుతుందని ఆత్మకూరు ఎస్ఈబిశాఖ అధికారి మారుతిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల జిల్లా ఎస్ఈబిశాఖ సూపరిడెంట్ రామోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేలం పాట కొనసాగుతుందని వివరించారు. వాహనాలను వేలం పాటలో దక్కించుకునే ఆసక్తిగల వారు తమ వివరాలు ఆధార్ కార్డు, రూ.1000 డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని వివరించారు. సమాచారం కోసం ఎస్ఈబి కార్యాలయంలో సంప్రదించాలని తెలియజేశారు.

